

సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామివారిని దర్శించుకున్న ముఖ్యమంత్రిని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 09 నవంబరు, 2024 | పేజీలు : 4


# ఎనిమిది రోజులు చిత్ర హింసలు

**ఫ్రెండ్లీ పోలింగ్‌కు సూర్యాపేట పోలీసులు నరాలు తెగేలా కొట్టి... మర్మాంగాలపై కొవ్వొత్తులతో కాల్చి విచారణ పేరుతో చిత్ర హింసలు పెడుతూ కొత్త అర్థం చెబుతున్నారు. విచారణ పేరుతో అదుపులో తీసుకొని అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. పోలీసులతో 8 రోజులు చిత్రహింసలకు గురై జైలుకు వెళ్లి తిరిగి వచ్చిన ఇరువురు ఖైదీలు మీడియా ముందుకు వచ్చి చెప్పిన నిజాలు వింటేనే ఒళ్ళు జలదరిస్తుంది.**



## నరాలు తెగేలా కొట్టి...

## మర్మాంగాలపై కొవ్వొత్తులతో కాల్చి

## విచారణ పేరుతో సూర్యాపేట పోలీసుల అత్యుత్సాహం

## మీడియా ముందు తమ గోడును వెల్లబోసుకున్న బాధితులు

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట రూరల్ పోలీసులు చోరీ కేసుల్లో సెప్టెంబర్ నెలలో మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదూరు మండలం మునగాలవీడు గ్రామానికి చెందిన దాసరి మురళి, దాసరి జంపయ్య, మాదగోని సుమన్, రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగిడి సురేష్ అదుపులో తీసుకోని విచారణ చేపట్టారు. అక్టోబర్ 5వ తేదీన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి 10 తులాల బంగారం, 75తులాల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు చెబుతూ రిమాండ్‌కు తరలించారు. ఇంత వరకు బాగానే ఉన్నా జైలు జీవితం గడిపి వచ్చిన వారిలో దాసరి మురళి, దాసరి జంపయ్యలు శుక్రవారం మీడియా ముందుకు వచ్చి పోలీసులు తమ పట్ల వ్యవహరించిన తీరును ఒళ్ళు జలదరించేలా ఉన్నాయి. విచారణ పేరుతో తమను సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలు నాయక్, కానిస్టేబుల్‌లు వేణు, ఉమామహేశ్వర్‌లు తమ ఇంటి నుండి స్టేషన్‌కు తీసుకవచ్చారని చెప్పారు. తెల్లవారుజామున సిఐ సురేందర్ రెడ్డి వచ్చారని పడుకున్న తమను లేపి ఓ రూంలోకి ఒకరి తరువాత మరోకరిని తీసుకెల్లి చిత్రహింసలు పెట్టినట్లు వాపోయారు. నేరాన్ని ఒప్పుకుంటారా... ఒప్పుకోరా అంటూ దాసరి మురళిని మర్మాంగాలపై కొవ్వొత్తి వెలుగించి కాల్చినట్లు బోరున విలపిస్తూ చెప్పారు. 2గంటల పాటు కాళ్లు, చేతులపై కూళ్లపోడిచారని చెప్పగా మరో బాధితుడు దాసరి జంపయ్య తనను కూర్చిలమీద ఎక్కించి చేతులు రెండు వెనక్కి విరిచి కిటికి తాళ్ళతో కట్టి కాళ్లు చేతులపై గంటన్నర పాటు చిత్రహింసలకు గురి చేశారని పేర్కొన్నారు. తాము పాత నేరస్తులమైన తమ కు ఈ నేరాలకు ఏలాంటి సంబంధం లేదని చెప్పిన వినకుండ 8 రోజుల పాటు ఓ పోలీస్ స్టేషన్ నుండి మరో పోలీస్ స్టేషన్‌కు మార్చుతూ చిత్రహింసలు పెట్టారని తెలిపారు. వారు పెట్టే హింసకు తాము తట్టుకొలేక చేయ్యని నేరాన్ని చేశామని అంగికరించామని చెప్పారు. అనంతరం కొంత మంది బంగారు దుకాణాల యజమానులను తమ ముందు ప్రవేశ పెట్టి మేము అమ్మని బంగారాన్ని వారికి అమ్మినట్లుగా చెప్పాలంటూ ఒప్పించారని వాపోయారు. ఏమి చేయాలో తెలియక తాము వారు చెప్పినట్లుగా చేశామని, వారి నుండి మొత్తం 90 తులాల బంగారం రికవరీ చేసి మీడియా ముందు మాత్రం 10 తులాలు మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు చెప్పడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. మేజిస్టేట్ ముందు తమను ప్రవేశ పెడితే తమ పరిస్థితిని చూసిన వారు మీపై పోలీసులు థర్డ్‌డిగ్రీ ఉపయోగించారా అని పదే పదే ప్రశ్నించిన పోలీసుల భయంతో తాము చెప్పలేకపోయామని తెలిపారు. పోలీసులు వారిని పెట్టిన చిత్రహింసలను తట్టుకొలేని వారు జైలులో అనుభవించిన బాధను కళ్లకు కట్టినట్లుగా వివరించారు. తమ ఆరోగ్యం రోజు రోజుకు క్షిణిస్తుండడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు చెప్పిన వారు మెడికల్ రిపోర్టులను మీడియాకు చూపించారు. నరాలు దెబ్బతినడంతో జంపయ్య రెండు చేతులు చచ్చుపడిపోయిన పరిస్థితి స్పష్టమవుతుంది.

**మొదటి నుండి పేట పోలీసుల తీరు వివాదాస్పదమే**

సూర్యాపేట పోలీసుల తీరు మొదటి నుండి వివాదాస్పదమే. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు అనేక వెలుగులోకి వచ్చాయి. గత పదేళ్ళ క్రితం ప్రేమ పేరుతో ఓ మైనర్ బాలికను వేదిస్తున్నారనే ఆరోపణలపై ఓ యువకుడిని అదుపులో తీసుకొని విచారణ పేరుతో చిత్రహింసలు పెట్టారు. చివరకు బాధిత బాలిక కుటుంబ సభ్యులకు అతడిని అప్పగించగా హత్య చేశారు. దీంట్లో పోలీసుల పాత్ర ఉండడంతో ఉన్నతాధికారులు నాటి సదరు అధికారిపై వేటు వేసిన విషయం అందరికి తెలిసిందే. మొన్నటికి మొన్న ఇరువురు స్థిరాస్థి వ్యాపారుల మధ్య తలెత్తిన భాగ పంపిణీలో ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులు ఇదే తీరును అనుసరించినట్లు పట్టణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. సివిల్ కేసుల్లో నిత్యం జోక్యం చే సుకోని అనేక మంది స్థిరాస్థి వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితులు లేకపోలేదు. వారు చె ప్పినట్లు వినకుంటే మ్యాన్‌హ్యాండ్లీంగ్‌కు వెనకాడని పరిస్థితి. ఇప్పటికైన ఉన్నతాధికారులు అత్యుత్సా హం చూపుతున్న అధికారులపై శాఖ పరమైన చర్య లు తీసుకుకోకుంటే పోలీసుల వ్యవస్థకు మాయని మచ్చను తీసుకవచ్చేలా ఉన్నారని ప్రజలు వాపోతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**ప్రజాపక్షం/ నాంపల్లి** : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని దేవరకొండ డిప్యూటీడిఎంహెచ్ఓ రవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్రంలోని పరిస్థితులను, సమస్యలను పలువురిని అడిగి తెలుసుకుని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రాథమిక కేంద్రంలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## హుండీలను జాగ్రత్తగా ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** దేవాలయ హుండిలను జాగ్రత్తగా ఉంచుకోవాలని కొండమల్లేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ శుక్రవారం ఒక ప్రకటనలో మండల పరిధిలోని దేవాలయ ధర్మకర్తలను కోరారు. దేవాలయాల వద్ద రాత్రి వేళలలో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిచినట్లయితే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్లను ఆరుబయట, పొలాల వద్ద పార్కింగ్ చేయకుండా మనుషులు ఉండే ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవాలని అన్నారు. వాహన యజమానులు ట్రాక్టర్లకు జిపిఎస్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## బొల్లెపల్లిలో ఆగని ముఖ్యమంత్రి

### నిరుత్సాహపడిన కార్యకర్తలు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్రలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టలో : భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ఆగుతారని భావించి, గ్రామం కార్యకర్తలు కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దాంతోపాటుగా కామ్రేడ్ రావి నారాయణరెడ్డి ఫోటో ఫ్రేమ్‌తో వేదిక ఏర్పాటు చేశారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి బొల్లెపల్లి గ్రామంలో ఆగకపోవడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిరుత్సాహపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆగకుండా వెళ్లడంతో కనీసం ఆ గ్రామంలో కొద్దిసేపు ఆగి, బస్సు దిగి అభివాదం చేస్తే బాగుండేదని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. సీఎం వెళ్ళిన వెంటనే నాయకులు కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కామ్రేడ్ రవి నారాయణ రెడ్డికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గడ్డమీది పారిజాత వీరస్వామి గౌడ్, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, రావి నారాయణరెడ్డి, కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన సందర్భంగా ట్రాఫిక్ జామ్



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో వాహనాలను నిలిపివేయడంతో ట్రాఫిక్ జామ్ అయింది. చిట్యాల నుంచి భువనగిరి వైపుకు వచ్చే వాహనదారులు, మినీ వాహనాలు అతిపెద్ద వాహనాలు ఉండడంతో సుమా రు అరగంటకు పైగా వాహనాలను నిలిపివేశారు. దీంతో ఈ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. సీఎం తిరుగు వెళ్లిపోయిన అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## మెరుగైన వైద్యం అందించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సామాన్యులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఇందిరాచౌక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సింధు (గైనిక్ జనరల్, ఆర్థోపెడిక్ ) హాస్పిటల్‌ను ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకోసం తక్కువ ఖర్చుతో కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందెలా చూడాలన్నారు. డాక్టర్లతో కలిసి వైద్యశాలలోని ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, జనరల్ వార్డులను పలిశీలించి సంతృప్తి చెందారు. యుక్త వయస్సులో ప్రజాసేవకై వైద్యశాలను ఏర్పాటు చేసిన డాక్టర్ కార్తిక్ గోపతి, డాక్టర్ సింధు మన్నెలను అభినందించారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మద్యం సేవించి వాహనాలు నడపకూడదని కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి వాహనదారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 9 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## సమయ పాలన పాటించకుంటే చర్యలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని డీసీహెచ్ఎస్ డాక్టర్ చిన్నునాయక్ హెచ్చరించారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని నకిరేకల్ ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేముల వీరేశం సూచనల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. శానిటేషన్ పనులను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వీరన్న, సివిల్ సర్జన్ ఈశ్వర్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ మాధవచారి తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** పట్టణంలోని పద్మా నగర్ లో గల ఎం కె వి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో జరుగుతున్న ఎన్ఏఎస్2024 మోక్ టెస్ట్ పరీక్ష ను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లం బిక్షపతి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల లోని అన్ని తరగతుల లో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి విద్యార్థులను పాఠ్యపుస్తకలలో ఉన్న ప్రశ్నలను అడిగి సమాధానం తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యాబోధన మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని ప్రధానోపాధ్యాయులు దమనేశ్వర్ రావు కి సూచించారు.అనంతరం నూతన ఉపాధ్యాయులతో సమావేశం అయ్యి విద్యాబోధన లోని మెలుకువ ల గురించి వివరించారు. ఉపాధ్యాయులు నీరజ, నరేష్, కావ్య, శ్రీలత, రాంబాబులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండల సమగ్ర శిక్ష అభియాన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్సి భవనంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గొడుగు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా పోరెల్ల వెంకన్న, కోశాధికారిగా రాధారపు సోమేష్, ఉపాధ్యక్షులుగా ఆర్ సుస్మిత, పెరుమాళ్ళ రాజీవ్, కార్యవర్గ సభ్యులుగా ఆర్ స్వప్న, బి కవిత, ఎ వాణి, కె సత్యనారాయణ, బి పార్వతమ్మ, ఎస్ వాణిశ్రీ, ఆర్ నీరజ, సునీతలను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు సోమేశ్వర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించే వరకు ఎంటిఎస్ ఇవ్వాలని అన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.



# మండలంలో టిడిపిని బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** తెలుగుదేశం పార్టీని అనంతగిరి మండలంలో మరింత బలోపేతం చేయాలని తెలుగుదేశం రాష్ట్ర నాయకులు, కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని త్రిపురవరం గ్రామంలో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తెలంగాణలో అధికారంలో లేకపోయి ఈ రోజుకు పార్టీకి ఎంతోమంది కార్యకర్తలు ఉండటం ఆనందంగా ఉందన్నారు. దేశంలో 1239 ప్రాంతీయ పార్టీలున్నాయని, అందులో తెలుగుదేశం పార్టీ 8వ స్థానంలో ఉందన్నారు. మండలంలో ఇంటింటికి తిరిగి టిడిపి సభ్యత్వాలను అధికంలో నమోదు చేయాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. అంతకు




ముందు స్వర్గీయ టిడిపి నాయకులు నందమూరి తారకరామారావు విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లు నర్సయ్య, చప్పల శ్రీనివాసరావు, కొత్త నరేష్‌రెడ్డి, సాయన్న, రాంబాబు, నరేష్, వీరబాబు, సాయి, నర్సయ్య, వెంకట్, నరేష్, అర్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే పాఠశాల భవనం కాకపోవడం



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఉన్న జడ్పి ఉన్నత పాఠశాల 2014/15 ఆర్థిక సంవత్సరంలో ఆర్ఎంఎస్ఎ సీమ్ రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభిమాన్ కింద పాఠశాల భవనం నిర్మాణం కోసం 34 లక్షల 98వేల రూపాయలు మంజూరు చేసినట్లు నల్లగొండ పార్లమెంట్ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టెండర్‌లో భాగంగానే ఆనాడు కాంట్రాకర్‌తో అగ్రిమెంట్ ఒప్పందం కుదుర్చుకున్నారు. కాని కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేయటం జరిగిందని, డబ్బులు పది లక్షల 17వేల 115 రూపాయలు డ్రా చేసినట్లు తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు భవన నిర్మాణ పనులను అధికారులు పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్యమైన వ్యవహారం వల్ల మంజూరైన డబ్బులు ఎక్కడికి తరలించిన విషయం పట్టించుకోకపోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల భవనం పూర్తిగా నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

# పట్టణ ప్రగతి నిధులు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రగతి నిధులను వెంటనే విడుదల చేయాలని 17వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహజన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 17వ వార్డు చింతలచెరువు కాలనీలో రూ. 5లక్షలతో చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిన తరువాతా మొదటి సారి సిసిరోడ్డు నిర్మించారని తెలిపారు. మున్సిపాలిటిల అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. డిఎంఈ, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీతో కలెక్టర్ మాట్లాడి పట్టణ ప్రగతి నిధులను విడుద చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర



మంలో మాజీ కౌన్సిలర్ వెల్పుల సుధాకర్, రేగట్టి సైదులు, మామిడిశెట్టి అంజయ్య, వేల్పుల ప్రభాకర్, మారయ్య, హేబేలు, మున్సిపల్ డిఇ సత్యారావు, ఎఈ తిరుమలేష్, సివిల్ అసిస్టెంట్ రేగట్టి భార్గవ్, శంకర్, కళ్యాణ్ పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే




**ప్రజాపక్షం/ రామన్నపేట:** నికరంగా ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. రామన్నపేటలో నిర్వహించిన సీపీఎం 8వ మండల మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించగా జహంగీర్ పాల్గొని మాట్లాడారు. దేశంలో నిస్వార్ధంగా, నిజాయితీగా ప్రజల పక్షాన పోరాడుతూ నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఎం అన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉన్నప్పుడు ప్రజల గొంతుకై నిలిచే వారని, పెట్టుబడిదారులు పార్లమెంటరీ వ్యవస్థలోకి వచ్చా డబ్బులు ఉన్న వారు మాత్రమే చట్టసభలో వెళ్తున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేదలపై పెను భారం మోపుతున్నారని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తెస్తూ కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. ఈ కార్ర్యమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, కల్లూరి మల్లేషం, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, వనం ఉపేందర్, మెడబోయిన మమత, కూరెళ్ల నరసింహా, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, మీర్‌ఖాజావలి, జంపాల ఆండాలు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ సేవలో లక్ష్మీనాథుడు



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** పట్టణంలోని పిల్లల మర్రి చెన్నకేశవస్వామి ఆలయంలో కార్తీక శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు రఘువరన్ ఆచార్యులు స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రఘువరన్ ఆచార్యులు మాట్లాడుతూ పురాతన ?ఆలయాలకు నిగూఢ క్షేత్రమైన పిల్లమర్రిలో ఉత్తర ముఖ ద్వారం కలిగిన లక్ష్మి సమేతంగా కొలువుదీరిన చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం వైభవంగా పుష్పాలంకరణ సేవ నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త హరిప్రసాద్, ఆలయ చైర్మన్ గూకంటి రాజారాబు రెడ్డి, ముడుంబై సారిక, దేవరశెట్టి నరహరి అనసూర్య, గవ్వ జానకిరెడ్డి, విజయలక్ష్మి , అంకం భిక్షం పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ట్రాక్టర్ మెకానిక్ల్ కుటుంబానికి పట్టణ ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని సంఘం అధ్యక్షులు రాందేవి ఆదినారాయణ అన్నారు. చివ్వెంల మండలం సూర్యనాయక్ తండాకు చెందిన జాటోతు వీరన్న(22) పట్టణంలో ట్రాక్టర్ మెకానిక్‌గా పని చేసి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులకు రూ. 50వేల ఆర్థికసాయంను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నవయస్సులోనే వీరన్న ప్రమాదంలో మృతి చెందడం బాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు అక్బర్, ప్రధాన కార్యదర్శి పల్స మహేష్, కోశాధికారి అనిల్ కుమార్, గౌరవ సలహాదారులు యూసుఫ్, శ్రీను, నాగిరెడ్డి, రాజు, మల్లేష్, ఉపేందర్, ధరావత్ రాజు, శ్రీను, కవిత పాల్గొన్నారు.

## వలిగొండకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/నూతనకల్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకోని శుక్రవారం మూసి ప్రక్షాళన కోసం ప్రారంభించే పాదయాత్రకు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆదేశాలతో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు వలిగొండకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళెం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, రామచంద్రయ్య, రవి యాదవ్, సాయి, ఆంజనేయులు, లింగమూర్తి, వెంకన్న పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/వేములపల్లి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్ ఆర్థిక సాయం అందజేశారు.మండల కేంద్రంలోని పగడాల చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడన్న విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆయన ఆ కుటుంబానికి భరోసా నిలవాలనే ఉద్దేశంతో 50 కేజీల బియ్యం,వేయి రూపాయలు నగదు అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య,ఎన్ఎస్‌యుఐ నాయకులు బొంగర్ల వినోద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దైధగిరి, మాతంగి చంటి,పుట్టల నాగయ్య పాల్గొన్నారు.



## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/గుండాల** : సిఎం రేవంత్‌రెడ్డి యాదగిరి గుట్ట పర్యటన నేపథ్యంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని మాజీ వైస్ ఎంపిపి మహేశ్వరం మహేందర్‌రెడ్డి అన్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ వైస్ ఎంపిపి మహేశ్వరం మహేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు అట్ల రంజిత్‌రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ గడ్డమీది మహోదయ్, రాజు, విద్యార్థి నాయకులు సాయి, మధర్, సోమయ్య ఉన్నారు.




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రతిపక్ష పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి ఖండించారు. ఆయన వెంట మండల రైతు సమన్వయ సంఘం కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, యాకరి నర్సింగరావు ఉన్నారు.




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** రేవంత్‌రెడ్డి ముసి పాదయాత్రలో భాగంగా బిఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో బిఆర్‌ఎస్ భువనగిరి టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ములకలపల్లి మాజీ ఎంపీటీసీ ప్రతిభా రాజేష్ నాయక్ ఉన్నారు.



**ప్రజాపక్షం/ శాలిగౌరారం** : ముఖ్యమంత్రి పర్యటనను బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు అడ్డుకుంటారనే ఉద్దేశంతో శుక్రవారం ఉదయం మండల పరిధిలోని మాధవరం కలాన్, చిత్తలూరు, ఊట్కూరు, వంగమర్తి, అడ్లూరు, తుడిమిడి గ్రామాల బిఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలను శాలిగౌరారం ఎస్సై సైదులు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ అక్రమ అరెస్టులను బిఆర్‌ఎస్ పార్టీ తీవ్రంగ ఖండిస్తున్నదని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి మండిపడ్డారు.



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా పర్యటన సందర్భంగా నల్లగొండ జిల్లాలో బిఆర్‌ఎస్ నేతల అక్రమ అరెస్టులు పర్వం కొనసాగింది. నకరికల్లు మాజీ ఎంఎల్‌ఎ చిరుమర్తి లింగయ్య ను ముందస్తు అరెస్ట్ చేశారు అదేవిధంగా తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్ ను కూడా ముందస్తు అరెస్ట్ చేసి ఆ తర్వాత పాత కేసులో కోర్టుకు హాజరు కాకపోవడంతో 14రోజుల పాటు రిమాండ్‌కు పంపారు.

## మద్దతుగా రైతులు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మూసీపునర్జీవం ప్రక్షాళన మద్దతుగా వలిగొండ సంగెంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాదయాత్రకు ఎమ్మెల్యే మందుల సామేలు పిలుపు మేరకు మండలపార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో మూసీ పరివాహక గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివెళ్లారు.

## కేంద్రం బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ దివ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మర్యాల గ్రామ పంచాయతీ వద్ద ఎస్ఎస్‌టి కీసర సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన సురక్ష శాచురేషన్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు అనుకోని దుర్ఘటన దుర్మరణం, వైకల్యం కలిగినా బీమా పథకాలు వారి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు . లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రతి ఒక్కరూ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని విధంగా మరణం సంభవించినప్పుడు వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కావద్దని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో చేరిన వ్యక్తి మరణించిన లేక శాశ్వత వైకల్యం పొందిన 2 లక్షల వరకు పొందవచ్చు అన్నారు. పాక్షిక అంగవైకల్యానికి లక్ష రూపాయల బీమా పరిహారం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి వంశీ, ఎస్ఎస్‌టిసిఎఫ్ఎల్ మండల కో ఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, కౌన్సిలర్లు భాను శ్రీ, ఉమామహేశ్వరి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం/చండూరు:** సామాజిక సేవా రంగంలో ముందుంటూ ఇటీవల కాలంలో మహాత్మా గాంధీ గ్లోబల్ ఫీస్ అవార్డు 2024ను అందుకున్న గాంధీజీ ఫౌండేషన్ మరియు గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ను శుక్రవారం స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సమాఖ్య ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు శ్రీమతి శేఖర్‌రెడ్డి , గోపిడి నారాయణరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలకు ఏ సమస్యలు వచ్చిన తన సమస్యగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యా సంస్థలను నిర్వహిస్తూ సామాజిక సేవా రంగంలో ముందుంటూ మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024ను సాధించడం గర్వంగా భావిస్తున్నానని ఇంకా మునుముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల



రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి గోన వెంకటేశ్వర్ రావు, కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, దయాకర్‌రెడ్డి, సత్యం, శ్రీనివాస్, యోగేశ్వర్‌రావు, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు శిరంశెట్టి శ్రీధర్ బాబు, నలగొండ టౌన్ అధ్యక్షుడు అజీజ్, జవహార్, యాదాద్రి భువనగిరి అధ్యక్షుడు డాక్టర్ పగిడాల జలంధర్‌రెడ్డి, సూర్యాపేట ప్రధాన కార్యదర్శి పగడాల ఉపేందర్‌రెడ్డి, ఎలినేని రాదాకృష్ణ, యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి మిర్యాల దుర్గాప్రసాద్ , సింగిరెడ్డి ప్రభాకర్ , సరికొండ వెంకన్న పాల్గొన్నారు.

## సిఎం పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శేణులు



**ప్రజా పక్షం /నల్లగొండ టౌన్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే పాదయాత్రకు నల్గొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాప్ కార్యాలయం నుంచి మర్రిగూడ బైపాస్ వరకు కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు ప్రారంభించగా పార్టీ శ్రేణులు ర్యాలీ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్లగొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, బొజ్జ శంకర్, ఇటికాల శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, గణేష్, శ్రీనివాస్, జూలకంటి శ్రీనివాస్, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి,గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం /మునుగోడు:** మునుగోడు మండల కేంద్రంలో ఈనెల 12న దొడ్డి కొమరయ్య విగ్రహా ఆవిష్కరణ కెవైసిఎస్ ఐదవ వార్షికోత్సవ పోస్టర్‌ను శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్ హాజరై మాట్లాడారు.మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కులమతాలకు అతీతంగా రాజకీయ నాయకులు,యువజన సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, నియోజక



వర్గ ఇన్చార్జ్ మందుల సత్యం,మండల అధ్యక్షుడు బండారు శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి కాల్నే మల్లేష్, ఉపాధ్యక్షులు మందుల సైదులు, వల్లూరి లింగయ్య, బాలం మహేష్, బండారు మహేష్, ఐలయ్య,బండారు మల్లేష్ పాల్గొన్నారు.

## షాట్‌ఫుట్‌లో శిష్య పాఠశాల విద్యార్థిని ప్రతిభ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా స్థాయి టోర్నమెంట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్లగొండ వారు నల్లగొండలో మేకల అభినవ స్టేడియంలో పోటీలను నిర్వహించగా పట్టణంలోని సెయింట్‌జాన్స్ పాఠశాల, శిష్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సెయింట్‌జాన్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎన్.సిరిమానిత జిల్లా స్థాయి షాట్‌ఫుట్ పోటీల్లో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. తమ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు క్రమశిక్షణ, చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన సిరిమానితను ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉచిత మెగా పశువైద్య శిబిరం



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో శుక్రవారం పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని నిర్వహిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 240 పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు, 39 పశువులకు చుడి పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంంలో మండల పశువైధ్యాధికారి డా. యాకుబ్, పాల సెంటర్ చైర్మన్ రెడ్డి రాజుల మల్లేష్, వెటర్నరీఅసిస్టెంట్ ప్రవీణ్, గోపాల మిత్రలు వంగూరి గోవింద్, కృష్ణ, శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

## మహాసభ కరపత్రాల ఆవిష్కరణ




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆల్ ఇండియా మహాసభ కరపత్రాలను యూఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరశురాం శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరణ చేశారు. క్రాంతి ఇంటర్, డిగ్రి కళాశాల విద్యార్థులతో సమావేశం అయి ఆయన మాట్లాడుతూ యూఎస్‌ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు డిసెంబర్ 14, 15 తేదిలలో విజయవాడ కేంద్రంలో జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌ఎఫ్ఐ దేవరకొండ పట్టణ అధ్యక్షుడు మహ్మాద్ సౌభాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెంటమ్మ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మండలంలోని కోదండపురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్ తల్లి పెంటమ్మ మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం కోదండపురం గ్రామంలో పెంటమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతేకాకుండా పెంటమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి,మండల నాయకులు రేటినేని ముత్యంరావు,మునగాల అంజిరెడ్డి ,వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ, కర్నాటిరవి, నరసింహచారి తదితరులు ఉన్నారు.



# ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంద ర్భంగా శుక్రవారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన



కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నల్గొండ టౌన్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయ ములో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీ టీసీ చిట్ల వెంకటేశం,ముత్తినేని శ్యామ్ సుందర్, అయిత గాని స్వామి గౌడ్, నాగులవంచ వెంకటేశ్వర్ రావ్,మునాసు వెంకన్న,శ్రీరామదాసు హరికృష్ణ,చిలకరాజు శ్రీనివాస్,జాకటి మోష, నలపరాజు శ్రీనివాస్,రాగి మురళి మండలి పరమేష్ ఎ పి ఎస్ అమరేందర్, రిటైర్డ్ వార్డెన్ పాధురి ఇంద్ర సేనా రెడ్డి,పిఎ రాం ప్రసాద్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని సుభాష్‌సెంటర్‌లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొ ద్దిన్, గంగుల రాజిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, జెల్లా వెంకటేశం, పున్నా రమేష్, గోదాసు పృద్వీరాజ్, అక్రమ్, గురుకు శివ, గొలుసుల ప్రసాద్, రిజ్వాన్, కక్కిరేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అయి టిపాముల పెద్దలు, తాళ్లపల్లి సత్తి రెడ్డి, పున్నా నరసింహా, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఇంద్రపాలనగరం, వెల్లంకి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్, పెద్దగోని వెంకటేశం, పి.మచ్చేందర్, గోపాల్ రెడ్డి, పబ్బు మల్లేష్, డబ్బు రమేష్, మేక నరేష్, బంగారుగడ్డ దాని, రుద్రాల విక్కి, సాయి, సురేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ హాలియాః** ముఖ్యమంత్రి జన్మదిన పురస్కరిం చుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి శుక్రవారం హాలియాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి కేక్ కట్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సలహాదారులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్ర రెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, సైదులుపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు భారత లవకుమార్ నేతృత్వంలో జిల్లా ముఖ్య నాయకుల సమక్షంలో పట్టణ కేంద్రంలో నేతాజీ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్ద కట్ చేసి స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్ది అంజిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు పాల్గొన్నారు. ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సీట్లు పళ్ళు పంపిణీ చేశారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా సెక్రటరీ రావుల అనిల్, మండల అధ్య క్షులు నారి మహేష్, నాగ రాజు, రామ్ చరణ్ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.





**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, వర్కింగ్ ప్రెసి డెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు వీరే షల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తిరుమ లగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, నాయ కులు మూల రవీందర్ రెడ్డి, సంకేపల్లి కొండల్ రెడ్డి, కౌన్సి లర్లు గిలకత్తులప్రియలత రాములుగౌడ్, వంశీ, భాస్కర్ నాయక్, రమేష్ గౌడ్,ఎల్లమ్మ, యాకన్న పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు, పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ కైసర్‌ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సలహాదా రుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ముత్యాలు, మాజీ ఉప సర్పంచ్ గంధం సరేష్, మాజీ ఎంపిటిసి జగన్, మాడ్గుల యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు కోట్ల జగ దీష్, ఏకుల సురేష్, అనిల్‌కుమార్, బక్కులయ్య, నీలం శ్రీనివాస్‌యాదవ్, తోటపల్లి వెంకటయ్య, బూడిద మల్లేష్ యాదవ్, వరికుప్పల శ్రీను, అందుగుల శ్రీను, సురేష్, సిద్దు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం సిఎం రేవం త్‌రెడ్డిని కలిసిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునా యక్ శాలువాతో సన్మానించి బోకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి దర్శనంలో, మూసి ప్రక్షాళనతో నల్గొండ ప్రజల ఆరోగ్యం బాగుండాలని,



మూసి కష్టాలు పోవాలని చేస్తున్న సిఎం పాదయాత్రలో బాలునాయక్ సిఎం రేవంత్‌రెడ్డితో అడుగులో అడుగేసి నియోజకవర్గ సమస్యలపై ప్రస్థావించారు.

**ప్రజాపక్షం/డిండి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్ర వారం డిండి రాజీవ్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయ కులు సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సిఎం రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌కట్ చేసి ప్రజలకు అరటిపండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం రాములు, వెంక టేష్, లక్ష్మ ణ్, ఖలీం, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి దినేష్, సలయ్య, ఖయ్యూమ్, మాధవ్, ఉమర్‌ఖాద్రి, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ 41వ వార్డులో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీసీ గణన ఒక విప్లవాత్మక విషయమని, ఆరు గ్యారెంటీల అమలు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలు రేవంత్‌రెడ్డి పాలనకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి కృష్ణవేణి, మహేష్, ధనుంజయ్‌రెడ్డి, ఇబ్రహీం, విష్ణు, వెంకన్న, రాజు, మురళీ, తిరుపతి, ఈశ్వర్, గిరి, జానకిరాములు, భరత్, ఎల్లమ్మ, నాగమ్మ, అశ్వినిలు పాల్గొన్నారు.

